తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం 07 ఆగష్టు 2026 | పేజీలు : 8






## కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూపులు..

**ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి.**

**మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రజా పాలన డేటా ఎంట్రీలో తప్పులు..**

**అర్హత ఉన్న సంక్షేమ పథకాలకు దూరం..**

**అశ్వాపురం ఆగస్టు 6 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కొత్త సామాజిక భద్రతా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వేలాది మంది అర్హులు ప్రభుత్వం నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో సామాజిక భద్రతా పెన్షన్లను పెంచడంతో పాటు కొత్త అర్హులకు కూడా పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో, ఇప్పటికీ కొత్త పెన్షన్ల అమలుపై స్పష్టమైన అధికారిక ప్రకటన వెలువడక పోవడంతో ప్రజల్లో నిరాశ వ్యక్తమవుతోంది. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు తదితర అర్హత కలిగిన వర్గాలకు చెందిన అనేక మంది కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుని నెలల తరబడి ఎదురుచూస్తున్నారు. జీవనాధారంగా సామాజిక భద్రతా పెన్షన్‌పైనే ఆధారపడే కుటుంబాలకు ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకుని కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న పెన్షన్ల మొత్తాన్ని కూడా ఎన్నికల హామీ మేరకు పెంచి అమలు చేయాలని పలు ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడేళ్లు పూర్తవుతున్నా కొత్త పెన్షన్ల ప్రక్రియ ప్రారంభం కాక పోవడంపై అర్హుల్లో అసంతృప్తి నెలకొంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అయినా ప్రభుత్వం కొత్త పెన్షన్లపై శుభవార్త ప్రకటించి, అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేసే ప్రక్రియను ప్రారంభిస్తే ఎంతో మందికి ఊరటనిస్తుందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. సమాజంలో అత్యంత బలహీన వర్గాలకు అందించే వృద్ధాప్య, వితంతు, వికలాంగుల తదితర సామాజిక భద్రతా పెన్షన్లు వారి జీవనోపాధికి కీలకమని, **వార్తా లోపలి పేజీలో**



## రోగులకు నాణ్యమైన వైద్యం విద్యార్థులకు మెరుగైన విద్యపై

### కలెక్టర్ అంకిత్ దృష్టి

**పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి, సీతారాంపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్**

**రోగులకు నాణ్యమైన వైద్య సేవలు, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందించాలి :కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు6 ( జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, పరిశుభ్రత, ఔషధాల లభ్యత, సిబ్బంది పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ వార్డులు, రక్త పరీక్షల విభాగం, ఔషధ నిల్వ గది, ఫార్మసీ తదితర విభాగాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వార్డుల్లో పరిశుభ్రత, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి ఆసుపత్రి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఔషధ నిల్వ గదిలో ఉన్న మందుల గడువు తేదీలను (ఎక్స్‌పైరీ డేట్లు) స్వయంగా తనిఖీ చేసిన కలెక్టర్, గడువు ముగిసిన లేదా గడువు సమీపిస్తున్న మందులను వెంటనే వేరు చేసి నిబంధనల ప్రకారం తొలగించాలని సూచించారు. రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఔట్‌పేషెంట్ విభాగానికి చికిత్స కోసం వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్యుల స్పందన, మందుల లభ్యత, పరీక్షల నిర్వహణ తదితర అంశాలపై ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు సకాలంలో అందేలా వైద్యులు, సిబ్బంది **వార్తా లోపలి పేజీలో**

## కాంగ్రెస్ లో పదవుల జోరు

### పక్కా కార్యకర్తకు పగ్గాలు అందేనా..!




**బోనకల్ ,ఆగస్టు 06 (జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు గానూ ఆగస్టు 15 నాటికి మండల, టౌన్, డివిజన్ , గ్రామ స్థాయి కమిటీల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని పీసీసీ భావిస్తున్న తరుణంలో గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ అధ్యక్ష పదవులు , కమిటీల ఎంపికపై ప్రస్తుతం జోరుగా కసరత్తు సాగుతోంది. **వార్తా లోపలి పేజీలో**

## వేగం తగ్గిన" ఇందిరా మహిళా డైరీ"




- నెలలు గడుస్తున్న మొదలుకాని గ్రౌండ్ లెవెలింగ్ పనులు
- "భట్టి కలల ప్రాజెక్టు" కై ఆశగా ఎదురుచూస్తున్న మహిళ సభ్యులు

**బోనకల్ ,ఆగస్టు 06 (జనంసాక్షి):**
తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలల ప్రాజెక్టు అయిన ఇందిరా మహిళా డైరీ పథకం మధిర నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్ట్ దశ దాటి రాష్ట్రవ్యాప్తంగా వేగంగా విస్తరించాల్సి ఉన్నప్పటికీ బోనకల్ మండల కేంద్రంలో పరిశ్రమ ఏర్పాటు కొరకు శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్న గ్రౌండ్ లెవెలింగ్ పనులు చుట్టూ ప్రహరీ గోడ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. గతంలో ఎంతో చురుకుగా గ్రామాలలో మహిళా సభ్యులతో సభ్యత్వాలు తీసుకొని పాడి గేదెలు కొరకు వివరాలు తీసుకొని వేగంగా సాగిన పనులు ఈ మధ్యకాలంలో నత్త నడకన సాగుతున్నట్లుగా మహిళా లబ్ధిదారులు చర్చించుకుంటు న్నారు. దీనికి ప్రధాన కారణం అధికారుల అలసత్వమా లేక ప్రభుత్వమే వేగం తగ్గించిందా అనే సందేహం మహిళా సంఘాలలో నెలకొంది. **మిగతా 2లో**

# దివంగత పెంకె మోహన్‌కు ఘన నివాళి

## దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 6 (జనంసాక్షి)**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రానికి చెందిన దివంగత పెంకె మోహన్ దశదినకర్మ కార్యక్రమంలో బూర్గంపహాడ్? అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెంకె మోహన్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు. పెంకె మోహన్ మృతి స్థానిక ప్రజలకు, సన్నిహితులకు తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెంట్లం గ్రామ సర్పంచ్ కారం శివ, బీఆర్ఎస్ నాయకులు వేముల హరీష్, భరత రాంబాబు, సత్యనారాయణ రెడ్డి, ఇనపనూరి రాంబాబు, చల్లా రమేష్, యాదాల వెంకన్న, బడుగు శంకర్, ధారావత్ శ్రీను, వడ్డే సత్యం, సీతారామరాజు, తేజావత్ శివ, మాజీ సర్పంచులు వాడే నాగరాజు, బైటి రాజేష్ తదితరులు పాల్గొని దివంగత పెంకె మోహన్‌కు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.





# ప్రజా ఉద్యమాల నిస్వార్థం నాయకుడు కామ్రేడ్ బొల్లోజు అయోధ్య చారి..

○సమాజ సేవ కోసం జీవితం అంకితం చేసినా మహానేత - కూనంనేని

○నిరంతరం ప్రజల పక్షాన పోరాడిన యోధుడు - షాబీర్ పాషా

○ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు

**మణుగూరు, ఆగస్టు 06 (జనంసాక్షి):**
ఎర్రజెండా ఉన్నంత వరకు పెదోడికి అండగా ఉంటామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు అన్నారు. గురువారం మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరయ్యారు. మొదట బయ్యారం నుంచి రామానుజం వరకు పాదయాత్ర చేశారు. అనంతరం రామానుజవరం లో ఏర్పాటు చేసిన బొల్లోజు అయోధ్య స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజల ఆశాజ్యోతి నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు గాని జీవించిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ అయోధ్య చారి అన్నారు. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే ఎర్రజెండా ఎల్లప్పుడు అండగా ఉంటుంది ఇవాళ పిల్లలకు ఉద్యోగం రావడం లేదు కష్టపడి చదివితే పేపర్ లీకేజ్ చేస్తున్నారు నిత్యవసర ధరలు ఆకాశాన్ని అందుకున్నాయి రైతులు కార్మికులు మహిళలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇది ఇలానే కొనసాగితే బతకలేక ఆత్మహత్య చేసుకుని పరిస్థితికి వస్తోంది. పినపాక నియోజకవర్గం లో పేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి చనిపోయిన ఆశయాలు ఆయన ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఆయన చేసిన సేవలు ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరు. ఏ పార్టీ వారికి సమస్య వచ్చిన తన దగ్గరకు వస్తే నేనున్నానని పరిష్కరణ చేసి పెద్దదిక్కుగా నిలిచిన వ్యక్తి ఈరోజు ఆయన లేడు అంటే ఈ నియోజకవర్గంలో పెద్ద తలకాయ లేదని బాధతప్ప హృదయంలో ఉన్నారు.









**కమ్యూనిస్టు అంటే ధైర్యం :**

కమ్యూనిస్టు లను చిన్న చూపు చూస్తున్నారు. పార్టీ గెలవాలంటే పొత్తు పెట్టుకుంటారు. గెలిచిన తర్వాత ముఖం చాటేస్తున్నారు. పేదల కోసం పనిచేయాలని అడిగితే చిన్న చూపు చూస్తున్నారు. మా పార్టీ లేకుంటే మీ గెలుపు ఎక్కడిది మా పార్టీకి న్యాయం చేయకపోతే తగిన బుద్ధి చెబుతాం.. పొత్తు కేవలం ప్రజలకు న్యాయం జరగడం కోసం పెట్టుకున్నాం మా వ్యక్తిగత స్వార్థం కోసం ఏనాడూ చేయలేదు. చిన్న సిరా చుక్క లక్ష మెదళ్లకు మేత అన్నట్లు మాకు మంచి చేస్తే సహకరిస్తాం చెడు చేస్తే ఎవరిని వదిలి పెట్టమని స్పష్టం చేశారు.
కేంద్రంలో బిజెపి పాలనకు వ్యతిరేకంగా ప్రజా చైతన్య యాత్ర... ప్రజా చైతన్య యాత్రను ఈరోజు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ప్రథమ వర్ధంతి రోజు ఇలాంటి కార్యక్రమం చేయడం తెలంగాణ కోసం ఆయన నేను ఇక్కడి నుంచి పాదయాత్ర చేశామని గుర్తు చేశారు. ఏ పోరాటానికైనా ప్రజా చైతన్య యాత్ర కైనా తను ముందుండి నడిచేవాడు కేంద్రం చేసే నిర్ణయాలు దేశానికి నష్టపూరితంగా మారుతుంది దాన్ని తిప్పుకొట్టడమే ఎర్రజెండా ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాబీర్ పాషా ,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వర రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ మున్నా లక్ష్మణ్ కుమారీ ,స్థానిక నాయకులు పుల్లారెడ్డి, రాంగోపాల్, దుర్గ్యాల సుధాకర్, జిల్లా కౌన్సిల్ సోంది కుటుంబరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్,పట్టణ అధ్యక్షుడు కురం రవి, సిపిఐ ఎంఎల్ ఆర్ మధుసూదన్ రెడ్డి సిపిఎం ఎస్ సాంబశివరావు , అయోధ్య కుటుంబ సభ్యులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వేగం తగ్గిన" ఇందిరా మహిళా డైరీ"

రాష్ట్ర అభివృద్ధిలో అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తూ తన సొంత నియోజకవర్గమైన మధిర నియోజకవర్గం వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు చేస్తూ నియోజకవర్గాన్ని రాష్ట్రానికి రోల్ మోడల్ గా నిలుపుతున్న భట్టి విక్రమార్క వేలాది కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చే ఇందిరా మహిళా డైరీ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు . ప్రైవేట్ డైరీ లకు దీటుగా మహిళా సంఘాలచే నిర్వహిం చే ఇందిరా మహిళా డైరీ త్వరితగతిన వేగం పెంచడం వలన ఎల్ నినో లాంటి విపత్కర పరిస్థితులలో కూడా పలు కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుంది. ఈ పథకంలో ?2 లక్షల యూనిట్ వ్యయంలో 70% (?1.40 లక్షలు) ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుండగా, మిగిలిన 30% లబ్ధిదారులు బ్యాంక్ రుణాల ద్వారా సమకూర్చుకోవాలి. ఈ 30% వాటా కోసం బ్యాంకుల నుంచి లోన్లు సకాలంలో క్లియర్ కాకపోవడం ప్రధాన అడ్డంకిగా మారినట్లు సమాచారం. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులలో నిజమైన అర్హులను గుర్తించడం, వారి గత లోన్ ట్రాక్ రికార్డులను పరిశీలించడం జిల్లాల వారీగా ఆలస్యం కావడం కూడా ఒక ప్రధాన కారణం కావచ్చు. పాలు సేకరించడానికి బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్లు (పాల శీతలీకరణ కేంద్రాలు) మరియు రవాణా సౌకర్యాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాల్సి ఉంది. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంలో 5 వేల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ప్రారంభించినప్పటికీ, మిగిలిన చోట్ల ఈ మౌలిక వసతుల కల్పన ఇంకా పూర్తి కాలేదు. ఒకేసారి పెద్ద సంఖ్యలో గేదెలు లేదా నాణ్యమైన ఆవులను ఇతర రాష్ట్రాల నుండి కొనుగోలు చేసి పంపిణీ చేయడంలో ఉన్న ఇబ్బందులు కూడా ఈ ప్రక్రియ ఆలస్యం కావడం, ఆ దిశగా అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం కూడా ఒక ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి , రాష్ట్రంలో పాల కొరతను అధిగమించడానికి ఈ ప్రతిష్టాత్మక పథకానికి త్వరగా మోక్షం లభించాలని పలువురు కోరుకుంటున్నారు. దీని ద్వారా మధిర నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 20,000 మంది పైగా మహిళా సంఘాల సభ్యులకు, పరోక్షంగా వందలాది మందికి దీని ద్వారా ప్రయోజనం చేకూరనుంది.

# నెల్లిపాక సొసైటీ చైర్మన్‌ను తొలగించాలి

## బీఆర్ఎస్ డిమాండ్..

అశ్వాపురం, ఆగస్టు 6 (జనంసాక్షి):
నెల్లిపాక సహకార పరపతి సంఘం చైర్మన్ తుక్కాని మధుసూదన్ రెడ్డిని పదవి నుంచి తొలగించి, రైతుల సొమ్ము దుర్వినియోగమై ఉంటే దానిని వడ్డీతో సహా వెంటనే రికవరీ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. అశ్వాపురం మండల కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2021?22 సంవత్సరానికి సంబంధించిన ఆడిట్‌లో సంఘానికి చెందిన సుమారు రూ.20 లక్షల మేర జమా?ఖర్చులకు సంబంధించిన వివరాలు చూపలేదని అధికారులు గుర్తించారని, దీనిపై సుదీర్ఘ విచారణ అనంతరం సంబంధిత అధికారుల నుంచి సర్‌చార్జి నోటీసులు జారీ అయ్యాయని పేర్కొన్నారు. రైతుల సొమ్ము దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న చైర్మన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని, అధికారులు సూచించిన మేరకు 18 శాతం వడ్డీతో సహా మొత్తం సొమ్మును రికవరీ చేయాలని ఆయన కోరారు. ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించాలని డిమాండ్ చేశారు. విచారణ ప్రక్రియలో అధికారులపై ఒత్తిళ్లు తీసుకువచ్చే ప్రయత్నాలు జరిగాయని ఆరోపిస్తూ, 2022 నుంచి ఇప్పటి వరకు సంఘం లావాదేవీలపై రీ-ఆడిట్ నిర్వహిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని, నిజాయితీ ఉంటే చైర్మన్ పదవికి రాజీనామా చేసి విచారణను ఎదుర్కోవాలని సవాల్ విసిరారు. రైతుల సొమ్ము రికవరీ చేయడంలో అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.
ఈ సమావేశంలో కందుల కృష్ణార్జునరావు, ఈదరా సత్యనారాయణ, కంచుగట్ల వీరభద్రం, వెన్న అశోక్ కుమార్, నక్కనబోయిన పాపారావు, నేలపట్ల సత్యనారాయణ రెడ్డి, చుంచు రామ్మూర్తి, కంసాని సత్యనారాయణ, శివారపు డాక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూపులు..

అర్హులైన వారందరికీ ఆలస్యం లేకుండా పెన్షన్లు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు, వికలాంగుల సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా మరోపక్క ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులు ఆన్లైన్ చేసే క్రమంలో మండల పరిషత్ కార్యాలయాల్లో అనేక తప్పులు దొర్లాయని వాటి ద్వారా సంక్షేమ పథకాలుకు అర్హత ఉన్నవారు పథకానికి అనర్హతకు గురికావడం జరిగిందని బాధితులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యాలయంలో తీసుకున్న దరఖాస్తులు మండల పరిషత్ కార్యాలయంలో సరిగా ఆన్లైన్ చేయడం లేదని తప్పులు దొర్లుతున్నాయని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆన్లైన్లో జరిగే చిన్న పొరపాటుతో అర్హత ఉన్న వారు ఆ పథకానికి దూరమవుతున్నారని మండల పరిషత్ కార్యాలయంలో ఆన్లైన్ ప్రక్రియ సక్రమంగా జరిగేలా పంచాయతీ కార్యదర్శులపై పర్యవేక్షణ కరువైందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త పెన్షన్ లపై ప్రభుత్వం త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుని శుభవార్త ప్రకటిస్తుందనే ఆశతో ఎదురుచూస్తున్నారు.

## రోగులకు నాణ్యమైన వైద్యం విద్యార్థులకు మెరుగైన విద్యపై

### కలెక్టర్ అంకిత్ దృష్టి

బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. పరిశుభ్రత, మందుల నాణ్యత, రోగుల పట్ల మర్యాదపూర్వక వ్యవహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండరాదన్నారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాల్వంచ మండలం సీతారాంపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను పరిశీలించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న విద్యా బోధన, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందుతున్నదా, భోజనం నాణ్యత ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుంటూ నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ దార ప్రసాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కేజీబీవీ విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు

### పలు ఆరోగ్య సూత్రాలపై అవగాహన

టేకులపల్లి,ఆగస్టు 6(జనంసాక్షి):

టేకులపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సులానగర్ వైద్యాధికారి కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించి సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, రక్తహీనత, పోషకాహార లోపం, చర్మ వ్యాధులు, దంత సమస్యలు,చెవి,ముక్కు,గొంతు సంబంధిత సమస్యలు,ఇతర ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన వైద్య సలహాలు, మందులు అందజేశారు. అనంతరం విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత,చేతులు శుభ్రంగా కడుక్కోవడం, సమ తుల్య పోషకాహారం తీసుకోవడం,రక్తహీనత నివారణ, రుతుక్రమ పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. అనంతరం పాఠశాలలోని వంటకు సంబంధించిన ఆహారాలను భద్రపరిచే గదిని వంటశాలను, టాయిలెట్స్ ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతు ఉపాధ్యాయులు, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ సూపర్వైజర్లు గుజ్జా విజయ, ఏఎన్ఎంలు సులోచన, చంద్రకళ, సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.





### రెండో విడత ఐటీఐ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలం ఆగస్టు 06 (జనంసాక్షి)**

ఆగస్టు-2026 విద్యా సెషన్‌కు సంబంధించిన రెండో విడత ఐటీఐ అడ్మిషన్ల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఆర్ఐటీఐ భద్రాచలం ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఎన్‌సీవీటీ విధానంలో భద్రాచలం కృష్ణసాగర్‌లోని ప్రభుత్వ ఆర్ఐటీఐ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏ టి సి)లో అందుబాటులో ఉన్న మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైయర్, సిఎన్‌సి మెషినింగ్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, ఇంజినీరింగ్ డిజైన్ టెక్నీషియన్ తదితర ట్రేడ్లలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, తొలి విడతలో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 20న సీట్ల కేటాయింపు జరుగుతుందని, సీట్లు పొందిన అభ్యర్థులు 21 నుంచి 24వ తేదీ మధ్య ప్రభుత్వ ఆర్ఐటీఐ భద్రాచలం, కృష్ణసాగర్‌లో హాజరై సంబంధిత ట్రేడ్లలో ప్రవేశం పొందాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఐటీఐ రిజిస్ట్రేషన్ ఫారం, ఎస్ఎస్‌సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బోనాఫైడ్ సర్టిఫికెట్లు, టీసీ, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, అవసరమైన ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు, ఇతర సంబంధిత పత్రాలతో ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఐటీఐలో హాజరు కావాలని ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు.

## కాంగ్రెస్ లో పదవుల జోరు

### పక్కా కార్యకర్తకు పగ్గాలు అందేనా..!

**బోనకల్ ,ఆగస్టు 06 (జనం సాక్షి):**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు గానూ ఆగస్టు 15 నాటికి మండల, టౌన్, డివిజన్ , గ్రామ స్థాయి కమిటీల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని పీసీసీ భావిస్తున్న తరుణంలో గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ అధ్యక్ష పదవులు , కమిటీల ఎంపికపై ప్రస్తుతం జోరుగా కసరత్తు సాగుతోంది.




పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా ఏఐసీసీ మార్గదర్శకాల ప్రకారం ఆగస్టు రెండో వారంలోగా లోకల్ కమిటీల ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. గ్రామాల్లో ఎప్పటి నుంచో పార్టీ జెండా మోస్తూ, నిలబడిన పాత కాంగ్రెస్ కార్యకర్తలకే 'గ్రామ కమిటీ అధ్యక్ష' పదవులు ఇవ్వాలని అధిష్ఠానం యోచిస్తోంది. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు, స్థానిక సమీకరణాల నేపథ్యంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారు కూడా గ్రామ అధ్యక్ష పీఠం కోసం గట్టిగా ప్రయత్నిస్తుండటంతో స్థానిక సీనియర్లలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా మోసి, లాఠీ దెబ్బలు తిన్న తమకు కాకుండా, అధికారంలోకి వచ్చాక చేరిన వలస నేతలకే కొన్ని గ్రామాలలో ప్రాధాన్యత దక్కుతుండటంతో పాత శ్రేణుల్లో తీవ్ర నిరాశ వ్యక్తమవుతోంది. బోనకల్ మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కమిటీలను ఎన్నుకోగా, పలు మెజారిటీ గ్రామాలలో ఇంకా ఉత్కంఠ నెలకొని ఉన్నది. కొన్ని మండలాలలో వర్గ పోరులు నడుస్తుండడంతో పాత కార్యకర్తలకు అన్యాయం జరగకుండా బ్యాలెన్స్ చేసేందుకు విడతల వారీగా పదవుల భర్తీ ప్రక్రియను ముగించాలని మండల నాయకులు యోచిస్తున్నారు. అధికారంలోకి వచ్చాక చేరిన వారికే పెద్దపీట వేస్తున్నారనే కారణంతో కొన్నిచోట్ల కాంగ్రెస్ కార్యకర్తలు తమ అసంతృప్తిని తోటి వారితో వ్యక్తపరుస్తున్నారు. మండలంలో గత సామాజిక వర్గాలకు ఇచ్చిన పదవులను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు తాజా గ్రామ అధ్యక్షులను నియమించే అవకాశం ఉన్నట్లు పలువురు కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు.

## సుందరయ్య నగర్‌లో విద్యుత్ స్తంభాల కొరత.. చీకటితో ప్రజలు బెంబేలెత్తు

### - వీధి దీపాలు ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని స్థానికుల విజ్ఞప్తి.

సారపాక ఆగస్టు 06 (జనంసాక్షి)

సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్య నగర్ ప్రాంతంలో విద్యుత్ స్తంభాల కొరత తీవ్రంగా ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నుంచి కృష్ణ ఇంటి వరకు కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, వీధి దీపాలు వెలిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల గోదావరి నది 56 అడుగులకు చేరి వరదలు రావడంతో సమీపంలోని జామాయిల్ తోటలు, పొలాల నుంచి విషసర్పాలు, ఇతర కీటకాలు కాలనీలోకి ప్రవేశిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రివేళల్లో వీధి దీపాలు లేకపోవడంతో ప్రాంతమంతా అంధకారంలో మునిగిపోతుండటంతో రోడ్లపై సంచరించే పాములు కనిపించక ప్రజలు ప్రాణభయంతో జీవిస్తున్నారని తెలిపారు. కాలనీలో విద్యుత్ స్తంభాలు తక్కువగా ఉండటంతో ఒక్కో స్తంభం నుంచి సుమారు 20 విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొన్నదని, దీంతో తరచూ షార్ట్ సర్క్యూట్లు జరుగుతూ ఇంట్లోని విద్యుత్ పరికరాలు దెబ్బతింటున్నాయని వాపోయారు. మరోసారి గోదావరి వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ కొత్త




విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు వీధి దీపాలు వెలిగేలా తక్షణ చర్యలు చేపట్టాలని సుందరయ్య నగర్ ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు, సారపాక మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గానికి విజ్ఞప్తి చేశారు.

# పాఠశాలకు ముఖ్యమంత్రి రూ.30 లక్షలు మంజూరు:కలెక్టర్ దివాకర టిఎస్

## ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరాను అభినందించిన ముఖ్యమంత్రి

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 6 (జనంసాక్షి)**
తిరుమలాయపాలెం మండలం గోపాల పురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితిపై వచ్చిన వార్తకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించాలని ఆదేశించారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గోపాలపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాఠశాల భవనం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ× గోపాలపురం ప్రాథమిక పాఠశాల భవనం కూలిపోయే పరిస్థితిలో ఉండటంతో గతంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద ఎంపిక చేసి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టలేదని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరా తన సొంత నిధులు రూ.40 వేల వ్యయంతో తాత్కాలిక షెడ్ నిర్మించి తరగతులు నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. విద్యార్థుల పట్ల ఆమె చూపిన బాధ్యత, అంకితభావాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరాను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవా దృక్పథం ఆదర్శప్రాయమని ప్రశంసించారు.



గోపాలపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.30 లక్షలు మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు.
పాఠశాల పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నందున నాణ్యతతో, వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ విల్సన్ ఎంపీడీఓ సిలార్ సాహెబ్, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఏఎంఓ., ఎంఈఓ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కొమరం భీమ్ విగ్రహానికి స్థలం కేటాయించాలి

## తహసీల్దార్‌కు ఆదివాసి నాయకుల వినతిపత్రం

**అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 6 (జనంసాక్షి)**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక, స్వాతంత్ర్య సమరయోధుడు కొమరం భీమ్ విగ్రహం ఏర్పాటు కోసం తగిన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ ఆదివాసి నాయకులు స్థానిక తహసీల్దార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు.మండల ఆదివాసి సంఘం అధ్యక్షుడు కుంజా వెంకటేష్ దొర ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన నాయకులు, మండల కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా ఆదివాసీ సమాజానికి గౌరవం చేకూరడమే కాకుండా, భావితరాలకు ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తి గురించి తెలియజేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇందుకోసం మండల కేంద్రంలో అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి కేటాయించాలని అధికారులను కోరారు.
ఈ కార్యక్రమంలో మడివి నాగేంద్రబాబు, తాటి చంద్రరావు, సున్నం వెంకటేష్, సున్నం సుధాకర్, గుర్రం బాలకృష్ణ, భీముడుగూడెం సర్పంచ్ కీసరి కృష్ణ, వాడే రవి తదితర ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.



# పెద్దవూర తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

పెద్దవూర ఆగస్టు 6 ( జనం సాక్షి)
పెద్దవూర మండల తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ భావజాల వ్యాప్తికర్త, ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి తహసీల్దార్ ఖాసిం నాయక్ గారు మరియు కార్యాలయ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఖాసిం నాయక్ గారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ గారి పాత్ర అమూల్యమైనదని కొనియాడారు.తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఆత్మగౌరవ పోరాటానికి మూలస్తంభంగా నిలిచిన జయశంకర్ గారు తన జీవితాన్ని పూర్తిగా తెలంగాణ ఉద్యమానికే అంకితం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలలో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు విడమరిచి చెప్పి, తెలంగాణ భావజాలాన్ని ప్రతి ఒక్కరిలో రగిలించిన మహనీయుడు ఆయన. జయశంకర్ గారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి.ఖాసిం నాయక్, తహసీల్దార్ ఈ కార్యక్రమంలోఉప తహసీల్దార్ (డిటి) శ్రీదేవిరెవెన్యూ ఇన్ స్పెక్టర్ (ఆర్ ఐ). హబీబ్మండల సర్వేయర్: రాము జీపీవోలు రఫీ, నరేందర్, రామస్వామి, పెద్దులు, జ్యోతి లైసెన్స్ సర్వేయర్లు రవి, పార్థు ఇతర రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



# జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ సార్ - భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్

**భద్రాచలం ఆగస్టు 06 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర సాధనలో యువకులకు స్ఫూర్తినిచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి ఉద్యమాన్ని నడిపిన స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ సార్ అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన ఆచార్య జయశంకర్ సార్ 92 వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1969 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రం కొరకు అహర్నిశలు పాటుపడుతూ, ఇటు ప్రజలకు, యువకులకు మనోధైర్యాన్ని నింపి 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు చేస్తున్నా మనం ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరిచేరే విధంగా పట్టుదలతో పని చేయాలని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు సేవ చేసి వారికి చెందవలసిన స్వయం ఉపాధి పథకాల గురించి చెప్పి, మంచి మనసుతో పని చేస్తే ప్రజలు మిమ్మల్ని కొనియాడటమే కాక వాళ్లు కూడా చాలా సంతోషిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఏ సి ఎం ఓ రమేష్, ఏపీవో పవర్ వేణు, ఎల్ టి ఆర్ డి టి మనిధర్, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, ఏవో సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, జి సి డి ఓ అలివేలు మంగతాయారు మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్ఫూర్తి ప్రదాత జయశంకర్



**ఖమ్మం ఆగస్టు 6 ( జనం సాక్షి )**
తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ తనదైన మేధస్సుతో తొలి మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని ఎస్ఆర్ బిజిఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా పేర్కొన్నారు.గురువారం ఆచార్య జయశంకర్92 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా దార్శనిక మార్గాన్ని స్మరించుకున్నారు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రి,ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద,ఏ.ఒ ఉమ, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ ,అధ్యాపకులు డా.లక్ష్మణరావు, డా.పిచ్చయ్య,డా.వై.రవివర్ధన్,ధర్మయ్య ఎం వి.రమణ,అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రిసర్వేపై రైతులకు అవగాహన కల్పించిన తహసీల్దార్

**పాలేరు ఆగస్టు (6) జనం సాక్షి .**



రిసర్వ్.పై.రైతులకు అవగాహన కల్పించిన తహసీల్దార్ లూథర్ విల్సన్.తిరుమలాయపాలెం మండలం పైనంపల్లిలో సర్పంచ్ ధారావత్ సరోజిని శంకర్ అధ్యక్షత న జరిగిన అవగాహన సదస్సులో. మాట్లాడుతూ రిసర్వే వలన. రైతులకు ఉండబడిన గిట్టు తగాదాలు ఉండవు ఒకరి భూమి మీద వేరేవాళ్ల పట్టాలు ఉంటే తీసివేస్తారు. ఎవరూ భూమి.అనుభవిస్తున్నా రూ వారికి మాత్రమే భూమి పాసు పుస్తకం ఇచ్చి బుధార్ కార్డ్ ఇవ్వటం జరుగుతుంది అని.ముందు గ్రామం హద్దులు నిర్ణయించి ఆతరువాత ప్రభుత్వం భూములను .రోడ్లను గుర్తించిన.రైతుల పట్టా భూముల సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు ముందుగా రైతులకు నోటీసులు ఇచ్చి రైతులను భూముల వద్దకు వచ్చితగాదాలు లేకుండ సర్వే ను జరిపించుకోండి అన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్.లక్ష్మణ్. జి పీ వో లక్ష్మణ్ గ్రామ కార్యదర్శి జయసింహ రెడ్డి వ్యవసాయ.విస్తరణ అధికారి ప్రదీప్ గ్రామ. రైతులు పాల్గొన్నారు.

# కేజీబీవీ అన్నపురెడ్డిపల్లిలో స్పాట్ అడ్మిషన్లు

## 7వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 6 (జనంసాక్షి)**
అన్నపురెడ్డిపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో 2026?27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ డి. శారద తెలిపారు.ఈ మేరకు 7వ తరగతిలో ఐదు ఖాళీ సీట్లు అందుబాటులో ఉండగా, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ , బైపీసీ గ్రూపుల్లో కూడా మిగిలిన ఖాళీ సీట్లకు అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని, ఆసక్తి గల విద్యార్థినులు తమ తల్లిదండ్రులతో కలిసి అవసరమైన విద్యా, వ్యక్తిగత ధ్రువపత్రాలతో కేజీబీవీ, అన్నపురెడ్డిపల్లి కార్యాలయాన్ని సంప్రదించి స్పాట్ అడ్మిషన్ పొందాలని సూచించారు.ప్రభుత్వ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత వసతి, భోజనం, పాఠ్య పుస్తకాలు తది తర సౌక˘ర్యాలు కల్పిస్తున్న కేజీబీవీలో ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ డి. శారద విజ్ఞప్తి చేశారు.





## జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి
## తహసీల్దార్ కరుణశ్రీ

**గుర్రంపోడు: ఆగస్టు 06 (జనంసాక్షి)**

తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గుర్రంపోడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ (ఎమ్మార్వో) కరుణశ్రీ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించిన మహోన్నత వ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జయశంకర్ ఆశయ సాధనకే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం జయశంకర్ సార్ అమరుడని నినదిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు.



## జయశంకర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి
### జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ ఉర్ రహమాన్ చిస్తీ

**భువనగిరి, ఆగస్టు 6 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంత బలాన్ని అందించిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ ఉర్ రహమాన్ చిస్తీ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహోన్నత వ్యక్తి ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి, రాష్ట్ర సాధన ఉద్యమానికి ఆయన అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని అన్నారు. జయశంకర్ ఆశయాలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. నేటి యువత, విద్యార్థులు ఆచార్య జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొని ఆచార్య జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.




## ఎంపీడీఓ కార్యాలయంలో
## ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**మేళ్లచెరువు జనం సాక్షి**

తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ ఆచార్య కోతపల్లి జయశంకర్ జయంతి వేడుకలను మేళ్లచెరువు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం, రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషిని సిబ్బంది స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పొనుగోడు విద్యుత్ విషాదం..
## చికిత్స పొందుతూ కార్మికుడు మృతి

**లైన్ క్లియర్ లేకుండానే పనులు? అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు**

**గరిడేపల్లి, ఆగస్టు 6 (జనం సాక్షి):**

గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో ఇటీవల విద్యుత్ మరమ్మతుల పనుల సందర్భంగా కరెంట్ షాక్‌కు గురై విద్యుత్ స్తంభంపై నుంచి కిందపడిన దిర్శించర్ల గ్రామానికి చెందిన ప్రైవేటు కార్మికుడు హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితుడికి వైద్యులు ప్రాణాలు కాపాడేందుకు ఒక కాలు, ఒక చేయి తొలగించి చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. చివరకు చికిత్స పొందుతూనే ఆయన మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఆరోపణల ప్రకారం విద్యుత్ లైన్ కు సంబంధించిన భద్రతా నిబంధనలు పూర్తిగా పాటించకుండా పనులు చేపట్టడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని సంబంధిత లైన్‌మెన్ కారింగుల అంజయ్య నిర్లక్ష్యం కారణమని ఆరోపించారు. ఘటన జరిగినప్పటి నుంచి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సంబంధిత సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదని వారు పేర్కొన్నారు. ప్రైవేటు వ్యక్తులతో విద్యుత్ పనులు చేయించడం నిబంధనలకు విరుద్ధమని తెలిసిన ఈ ఘటనపై విద్యుత్ శాఖ స్పందించకపోవడం బాధాకరమని స్థానికులు అంటున్నారు. ఒక నిండు ప్రాణం బలైపోయిన తర్వాత కూడా బాధ్యులపై చర్యలు లేకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కెనాల్ పనులకు ఇండ్లు షాపులు తొలగిస్తామంటే ఊరుకునేది లేదు
### ఆర్ త్రి కెనాల్ పక్కన నివసిస్తున్న 300 కుటుంబాల బడుగు బలహీన వర్గాల ఆవేదన

నేరేడుచర్ల ఆగస్టు 6 (జనంసాక్షి): ఆర్ త్రీ కెనాల్ ఆధునికరణ పనులకు అడ్డుగా ఉన్నాయనే సాకుతో జాతీయ రహదారి వెంట గత 50 సంవత్సరాలుగా జీవిస్తున్న బడుగు బలహీన వర్గాల వారి ఇండ్లు షాపులను తొలగిస్తామంటే చూస్తూ ఊరుకోబోమని నేరేడుచర్ల పట్టణ ఆర్ త్రీ కాలువ బాధితుల సంఘం డిమాండ్ చేసింది. ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వాలు పనిచేయాలే తప్ప ప్రజల వినాశనం కోరుకోవద్దంటూ ప్రజలు కంటతడి పెట్టారు. నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో గురువారం ఆర్ త్రీ కాలువ బాధితుల సంఘం సమావేశం ఏర్పాటు చేసింది. అఖిలపక్ష నాయకులు దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ 2022 సంవత్సరంలో జాతీయ రహదారి పనులకు అడ్డుగా ఉన్నాయని పట్టణంలో కొంతమేర షాపులు ఇండ్లు తొలగించడం జరిగిందని అదే సమయంలో ఆర్ త్రీ కాలువ పక్కన నివసిస్తున్న ఇండ్లను షాపులను తొలగించాలని నాడు అధికారులు ప్లాన్ చేసినప్పటికీ తాము అప్పుడు అధికార పక్షంలో ఉండి అడ్డుకొని ఆపించామని నేడు మేము అధికారంలో లేమని ఇప్పుడు అధికారంలో ఉన్న పాలకులు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారితో మాట్లాడి ఆపించాలని లేకపోతే భవిష్యత్తులో నేరేడుచర్ల ప్రజలు క్షమించరని గుర్తు చేశారు. అనంతరం నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, నేరేడుచర్ల తాసిల్దార్ సురిగి సైదులు గౌడ్ లకు తమ ఇండ్లను షాపులను తొలగించవద్దని కోరుతూ అఖిలపక్ష నాయకులతో పాటు ప్రజలు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అరిబండి సురేష్ బాబు, ధూళిపాల ధనుంజయ నాయుడు, కొనతం నాగిరెడ్డి, కరీముల్లా



హుస్సేన్,సైదా,కొదమగండ్ల నగేష్, సరికొప్పుల నాగేశ్వరరావు, చ న్నబోయిన సైదులు, ఇంజమూరి వెంకటయ్య, రాపోలు నవీన్, ఇంజమూరి రాము, జయ బాబు, నీలా రామ్మూర్తి, మెట్టు మధు, వాసపల్లయ్య సురగాని వెంకన్న గౌడ్, కందిబండ శ్రీనివాస్, భువనగిరి అంజయ్య,వెంపటి వెంకన్న బాలెన సైదులు ముషం నరసింహ మల్లేశ్వరరావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న... సినీ నటుడు శ్రీకాంత్

**యాదగిరిగుట్ట టెంపుల్ ఆగస్టు 6 (జనంసాక్షి)**



తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సినీ నటుడు శ్రీకాంత్. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సినీ నటుడు శ్రీకాంత్. స్వామివారి దర్శనానంతరం వేదమండపం లో సినీ నటుడు శ్రీకాంత్ కు వేదాశీర్వచనం చేసిన వేదపండితులు. వారికి స్వామి వారి చిత్రపటం లడ్డు ప్రసాదం అందజేసిన ఆలయ ఈఓ భవాని శంకర్

## గడ్డిపల్లి మోడల్ స్కూల్లో బేటి బచావో-బేటి పడావో కార్యక్రమం

గరిడేపల్లి, ఆగస్టు 6 (జనం సాక్షి):



గడ్డిపల్లి మోడల్ స్కూల్లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో- బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య మాట్లాడుతూ అమ్మాయిలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని పుస్తకాలకు దగ్గరగా ఉండాలని ఆడపిల్లలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చేవరకు చదువుకోవాలని అన్నారు. వినోద్ మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుతం ఆడపిల్లలే కాకుండా మగపిల్లలకు వివక్ష ఎదుర్కుంటున్నారని సమాజంలో చైతన్యం వచ్చినప్పుడే మనదేశం బాగుపడుతుందని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్న కుమారి మాట్లాడుతూ క్రమశిక్షణతో మెలుగుతూ చదువులో రాణిస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం కోసం పోరాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు ప్రహరీ కమిటీ వైస్ చైర్మన్ డా. కందుల శివకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని అవకాశాల కోసం ఎదురు చూడొద్దని అవకాశం సృష్టించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్, వీరభద్రం,విష్ణువర్ధన్,దామ్లా, చిన్న బాలయ్య, వెంకటేశ్వర్లు,శాంతి ప్రియ ,మల్లికార్జున్ రెడ్డి,షాహిద్ అక్బర్,అనిల్, నాగుల మీరా, నవాబ్, భూ లక్ష్మి,శేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పనితీరుపై కదిలిన పార్టీలు..

## కదలని అధికారులు - బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా






**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 6 (జనంసాక్షి)**
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, ప్రజా సమస్యలు, పరిపాలనా వైఫల్యాలపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించి డిప్యూటీ కమిషనర్కు వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిపత్రంలో నగరంలోని పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు, పార్కుల నిర్వహణ, అక్రమ నిర్మాణాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం తదితర అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఆర్జేసీ కృష్ణ, కర్ణాటి కృష్ణ, బచ్చు విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఖమ్మం కార్పొరేషన్ అవినీతికి అడ్డాగా మారిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో భారీ ఎత్తున లంచాలు తీసుకుంటూ పట్టుబడిన అధికారుల వ్యవహారం ఖమ్మం కార్పొరేషన్‌లో అవినీతి ఏ స్థాయికి చేరుకుందో ప్రజలకు స్పష్టంగా తెలిసిపోయిందని అన్నారు. అలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి, కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఒకటై ఈ దారుణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదల ఆశలను దోచుకుంటున్న వారిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో డీజిల్ వినియోగంలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బ్రేక్‌డౌన్ అయిన లేదా వినియోగంలో లేని కార్పొరేషన్ వాహనాల నంబర్లను నమోదు చేసి అక్రమంగా డీజిల్ తీసుకుంటున్నారని, అధికారులు, కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కై ఆ డీజిల్‌ను సొంత వాహనాలకు వినియోగించడంతో పాటు కొంత డీజిల్‌ను బయట విక్రయిస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం కలిగిస్తున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంపై స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల సౌకర్యార్థం నగరంలోని పలు ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్లతో పాటు వాటికి అనుబంధంగా షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించామని తెలిపారు. ఆ సమయంలో పారదర్శక టెండర్ విధానంలో షాపులను కాంట్రాక్టర్లకు కేటాయించి, వారే ఆయా పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ బాధ్యతలు చేపట్టే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విధానాన్ని పూర్తిగా ధ్వంసం చేశారని,ప్రజల సౌకర్యాలను పక్కనబెట్టి, ప్రజా ఆస్తులను రాజకీయ ప్రయోజనాలకు వినియోగిస్తున్న వారిపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో పారిశుధ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని, డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడం వల్ల మురుగు నీరు రోడ్లపైకి వస్తోందని, తాగునీటి సమస్యలు, వీధి దీపాలు వెలగకపోవడం, రోడ్ల దుస్థితి, పార్కుల నిర్వహణలో నిర్లక్ష్యం, అక్రమ నిర్మాణాలపై చర్యలు లేకపోవడం వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ అన్ని అంశాలను వినతిపత్రంలో సమగ్రంగా ప్రస్తావించినట్లు తెలిపారు. ఖమ్మం కార్పొరేషన్‌లో జరుగుతున్న ప్రతి అవినీతి, అక్రమంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరైనా సరే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఖమర్, ఆంధ్ర బ్యాంకు చెర్మన్ బి.రెడ్డి నాగచంద్రారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, మాజీ కార్పొరేటర్లు షేక్ మక్బూల్, తోట రామారావు, మాటేటి నాగేశ్వరరావు, శీలంశెట్టి వీరభద్రం, పల్లా రోజ్ లీనా, బిక్కసాని ప్రశాంత లక్ష్మి, దండా జ్యోతి రెడ్డి, కూరాకుల వలరాజు, పసుమర్తి రామ్మోహన్, బుర్రి వెంకట్, మైనారిటీ నాయకులు తాజుద్దీన్, భోజట్ల రామ్మోహన్, పాలడుగు పాపారావు, ఊటుకూరి రవికాంత్, బొమ్మెర రామ్మూర్తి, మాజీ కౌన్సిలర్లు పొన్నం వెంకటేశ్వర్లు, కొప్పెర నరసింహారావు, అలాగే దడాల రఘు, వంగాల వెంకట్, వంగవీటి శీను, దేవభక్తుని కిషోర్, షకీనా, గొల్లపూడి రాంప్రసాద్, డోలే సాయి, తోట రమేష్, లింగనబోయిన సతీష్, మిట్టపల్లి రవి, చేతి కృష్ణ, మాటేటి కిరణ్, బలుసు మురళీకృష్ణ, వాంకుడోత్ సురేష్, కందాల వీరేందర్, కార్మిక నాయకులు పాషా,సత్తార్ మియా ,హెచ్చు ప్రసాద్, చిట్టెంశెట్టి పరమేష్, బండారు శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి రవి, పాషా, గడ్డం త్రిలోక్, సద్దాం, కాట్రాల దినేష్, ఆరంపల వీరభద్రం, మోహిన్, ఈశ్వర్, చిన్న మల్లేశం, కోటి, కోలేటి రాధా, తొట్టి కొమరయ్య, మోరంపూడి సాయి, సూత్రాల శీను, నన్నేబోయిన సురేష్, యడెల్లి బిక్షం,విడతల రామ్మూర్తి, సైదా హుస్సేన్, హిమామ్, జానీ, మున్నా, చోటు, చంటి, నారమళ్ల వెంకన్న, అశోక్, టుడేటి లింగరాజు, మాధవి,ఉస్మాన్ బురాన్ జావిద్, తలారి కిట్టు, రామాంజనేయులు, రంగాచారి, పోలేపొంగు వెంకట్, తీగల సతీష్ గౌడ్, బుజ్జి అశోక్, భాష, పొంగి వెంకటేశ్వర్లు, తాజ్ తదితరబీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కళాశాల విద్యార్థినులకు జరిమానాలు విధించవద్దు.

ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 6 (జనం సాక్షి)
ఖమ్మం రైల్వే స్టేషన్‌కు ఆనుకుని ఉన్న ప్రభుత్వ మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలకు ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థినులు రాకపోకలు సాగిస్తున్నారు. కళాశాలకు వెళ్లే క్రమంలో రైల్వే స్టేషన్ ఫుట్ పాత్ బ్రిడ్జి ప్లాట్ ఫామ్ మీదగా వెళ్లాల్సిన పరిస్థితి ఉండటంతో అతిత్సాహంతో చట్టాలు మారాయని విద్యార్థినులపై జరిమానాలు విధిస్తున్నారని, గుంజీలు తీయాలని వేధిస్తున్నారని తెలిసిన వెంటనే తెలిసిన వెంటనే , ఖమ్మం జిల్లా అధ్యక్షులు సురేష్ ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర సమన్వయకర్త జమ్మి అశోక్, జార్జిరెడ్డి జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల , ప్రతినిధి బృందం వెళ్ళి ఖమ్మం రైల్వే స్టేషన్ మేనేజర్‌ను కలిసి సమస్యపై చర్చించడం జరిగింది. ఉమెన్స్ జూనియర్ ఓ డిగ్రీ కళాశాలలో చదువుకునే వందలాది మంది విద్యార్థులు కళాశాలకు వెళ్లేందుకు అనేక సంవత్సరాలుగా ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నారని, రైల్వే చట్టాలు మారాయి, రూల్స్ మారాయి అంటు కళాశాలకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు ప్లాట్ ఫామ్ టికెట్ లేదని కారణం తో విద్యార్థులను ఆపి ఫైన్ కట్టండి అని వేధించటం, కట్టకపోతే గుంజీలు తీపిస్తామని బెదిరించడం ఇవి ఏ చట్టాల కిందికి వస్తాయని ప్రశ్నించారు, రైల్వే స్టేషన్ పక్కన కళాశాలలు నడుస్తున్నప్పుడు విద్యార్థులు ప్లాట్ఫామ్ నుంచి అటువైపు ఇటువైపు దాటటానికి రైల్వే అధికారులు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్ కలిసి పాస్ లు అందించాల్సి బాధ్యత రైల్వే చట్టాల్లో ఉంది అని గుర్తు చేశారు, దానితో పాటు ఫుట్ పాత్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలి అనేది రైల్వే చట్టాల్లో ఉన్నది అని విద్యార్థి సంఘాల ప్రతినిధి బృందం ఖమ్మం రైల్వే స్టేషన్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థి సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తికి స్టేషన్ మేనేజర్ సానుకూలంగా స్పందించారు. ఇలాంటి పరిస్థితి మళ్లీ పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ మహిళా డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థినులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థులపై ఎలాంటి జరిమానాలు విధించకుండా సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి విద్యార్థి సంఘాల ప్రతినిధి బృందంలో కృష్ణవేణి,హర్షిత,వర్షిని, అనూష,దివ్య, అఖిల,యక్షిత,స్పందన,సౌమ్య,రాజేశ్వరి,మహామూదా,రుక్సానా,ఉష,కీర్తన,త్రిష,పూజిత, సాయిచరణ్య,నవ్య తదితరులు ఉన్నారు.

## పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు

### మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత

**మధిర,ఆగస్టు 06 (జనంసాక్షి):**
మధిర ప్రభుత్వ జూనియర్ కాలేజీలో తెలంగాణ ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గురువారం కాలేజీ ప్రిన్సిపల్ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేదరికం ఏ విద్యార్థి చదువుకూ ఎప్పటికీ అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పేద,మధ్యతరగతి విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ సర్కార్ పూర్తి భరోసా ఇస్తోందని,విద్యార్థులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధని కుమార్, కౌన్సిలర్లు దోర్నాల శిరీష, రమణ నాయక్ కాలేజీ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

మధిర, ఆగస్టు 06 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర సాధన సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మధిరలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుల్లో ప్రొఫెసర్ జయశంకర్ ఒకరని పేర్కొన్నారు.
ఆయన చూపిన మార్గంలోనే ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్, మాజీ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, 19వ వార్డు కౌన్సిలర్ వై.వి. అప్పారావు, వంగవీడు మాజీ సర్పంచ్ వీరారెడ్డి, బొగ్గుల భాస్కర్ రెడ్డి, కటికల సత్యనారాయణ రెడ్డి, ఆళ్ల నాగబాబు, సైదా, చిదిరాల రాంబాబు తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

# పాల్వంచలో మహిళ ఫిర్యాదు సంచలనం..

## టిఆర్ఎస్ లీడర్ రామకాంత్ పై చర్యలు వేగవంతం చేయాలి బాధితురాలు






**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 06,( జనంసాక్షి):** పాల్వంచకు చెందిన వివాహిత గ్లోరీ మేడ్చల్ ఫాతిమా నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు బొమ్మిడి రమాకాంత్‌పై చేసిన ఆరోపణలు స్థానికంగా, జిల్లాలో తీవ్ర చర్చకు దార తీస్తున్నాయి . తనపై నమోదైన ఎఫ్ఐఆర్ అనంతరం కూడా నిందితుడి నుంచి బెదిరింపులు కొనసాగుతున్నాయని, తనకు మరియు తన కుటుంబానికి ప్రాణహాని ఉందని ఆమె మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు.
బాధితురాలి కథనం ప్రకారం, పరిచయాన్ని ఆసరాగా చేసుకుని తనపై అసభ్యంగా ప్రవర్తించడం, అప్పు వ్యవహారాన్ని అడ్డుపెట్టుకుని ఖాళీ చెక్కును దుర్వినియోగం చేయడం, శారీరకంగా లొంగిపోవాలని పలుమార్లు వేధించడం, నగ్న వీడియో కాల్స్ చేయడం, మార్ఫింగ్ ఫొటోలు సోషల్ మీడియాలో పెడతానని బెదిరించడం వంటి చర్యలకు పాల్పడ్డారని రోధిస్తూ కన్నీటి పరమై తెలిపింది. తాను రూ.60 వేల అప్పు తీసుకున్నప్పటికీ, తన ఖాళీ చెక్కుపై రూ.8.50 లక్షలు నమోదు చేసి చెక్ బౌన్స్ కేసుతో బెదిరించి, ఆ పరిస్థితిని ఉపయోగించుకుని లైంగిక వేధింపులకు పాల్పడేందుకు ప్రయత్నించారని ఆమె పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై తాను 25-07-2026న పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదైందని, అయినప్పటికీ నిందితుడు రాజకీయ అండదండలు ఉన్నాయని చెబుతూ తనను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు.
అలాగే, తన ఖాళీ చెక్కును దుర్వినియోగం చేసిన సాయి అనే వ్యక్తిపై కూడా వెంటనే కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. పోలీసులు నిందితుడి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ విచారణ జరిపితే నిజాలు వెలుగులోకి వస్తాయని, వీడియో కాల్స్, సందేశాలు, ఇతర డిజిటల్ ఆధారాలు బయటపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, ఈ కేసును బలహీనపరిచే లేదా ప్రభావితం చేసే ప్రయత్నాలను అడ్డుకొని, నిష్పాక్షిక విచారణ చేపట్టి, అవసరమైతే చట్టం ప్రకారం కఠినమైన సెక్షన్ల కింద చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులను కోరారు. తనతో పాటు గతంలో కూడా ఇతర మహిళలు ఇలాంటి వేధింపులకు గురయ్యారని సమాచారం ఉందని, పూర్తి స్థాయి విచారణ నిర్వహిస్తే మరిన్ని బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై తాను 25-07-2026న పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదైందని బాధితురాలు తెలిపారు. అయితే, ఎఫ్ఐఆర్ నమోదైన తర్వాత కూడా నిందితుడు "నా వెనుక బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అండదండలు ఉన్నాయి. ఢిల్లీ స్థాయిలో నాకు పలుకుబడి ఉంది. నన్ను ఎవరూ ఏమీ చేయలేరు" అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆమె ఆరోపించారు. అలాగే, తాను ఎంపీకి పీఏగా, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఉన్నానని చెబుతూ కేసును ప్రభావితం చేసేలా మాట్లాడుతున్నాడని కూడా ఆమె మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల నిజానిజాలను కూడా పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేసి, అవసరమైతే సంబంధిత అంశాలపై విచారణ జరపాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



## కల్లూరు మున్సిపాలిటీలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**కల్లూరు, ఆగస్టు 6(జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త మహోన్నత విద్యావేత్త, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ దరావత్ మోహన్ నాయక్ , మున్సిపల్ కమిషనర్ జి. సాయికృష్ణ రెడ్డి పలువురు కౌన్సిలర్లు కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు, కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానానికి ఆయన జీవితాంతం అంకితభావంతో పనిచేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు బీరెల్లి మాధవరావు ,, దాసరి సుధారాణి మహమ్మద్ ఇస్మాయిల్, ఉబ్బన రాంబాబు గుండ్ల పుల్లారావు మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుపొట్రూ అర్జున్ రావు, కాంగ్రెస్ నాయకులు దామాల రాజు , యాస శ్రీకాంత్. శ్రీలం కృష్ణారెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ బాజీ భాయ్, బీఆర్ఎస్ నాయకులు, సయ్యద్ ఇంతియాజ్, దార్ల నరసింహారావు, కార్యాలయ సిబ్బంది, మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10న జైలు భరోను విజయవంతం చేయాలి: యాసా నరేష్



**చంద్రుగొండ, ఆగస్టు 6 (జనం సాక్షి):**
కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 10న నిర్వహించే దేశవ్యాప్త జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాసా నరేష్ పిలుపునిచ్చారు. గురువారం సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సదస్సులో ఆయన మాట్లాడారు. కార్మిక చట్టాల మార్పులు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, రైతులకు గిట్టుబాటు ధర చట్టం అమలు చేయకపోవడం, అమెరికాతో వ్యవసాయ వాణిజ్య ఒప్పందాలు, ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని, ఆగస్టు 10న జరిగే ఆందోళనలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా కొత్తపల్లి జయశంకర్ జయంతి



**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 6 (జనంసాక్షి)**
తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా ఖమ్మం విద్యుత్ శాఖ ఉద్యోగులు జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసోసియేషన్ రాష్ట్ర నేత బాదావత్ బాబు నాయక్, డి.ఇ. సి.హెచ్. నాగేశ్వరరావు, డి.ఇ.ట్రాన్స్ కో యం.రాధాకృష్ణ, ఎస్.సీ. ట్రాన్స్ కో వి. రాంబాబు, డి.ఇ.వైరా వై. రమేష్, ఎస్.సీ. ఇ. శ్రీనివాసచారి మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. అనంతరం జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఉద్యోగులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొని ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీ.ఇ.ఇ.ఏ. ఖమ్మం బ్రాంచ్ ప్రతినిధులు టి.జీ. ట్రాన్స్ కో మరియు టీ.జి.ఎన్.పి.డిసి.ఎల్. అధికారులు ఇంజనీర్లు ఉద్యోగులు జి.మధు, ఏ.ఇ., డి. సాంబశివరావు ఏ.డీ., ఎన్.నాగరత్నమ్మ డీ.ఇ., యం. సతీష్ ఏ.డీ.ఇ., జి.కవిత ఏ.డీ.ఇ., రాకేష్ ఏ.డీ.ఇ తదితరులు పాల్గొన్నారు.

## వేణుకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 6 (జనం సాక్షి)** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తన దాతృత్వాన్ని మరోసారి చాటిచెప్పారు. ఉద్యోగాల భర్తీకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేయకపోవడంతో మానసిక ఆందోళనకు గురైన గడ్డం వేణుకుమార్ గౌడ్ ఈనెల ఒకటవ తేదీన ఆత్మహత్యకు యత్నించిన విషయం తెలిసిందే. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం వాస్తవ్యులు గడ్డం భద్రయ్య కుమారుడైన వేణుకుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ పూర్తి చేసి ఉద్యోగం కోసం పోటీ పరీక్షలకు సంసిద్ధమవుతున్నారు. అయితే, నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసి, అవి విడుదల కాకపోవడం తో తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనై ఆత్మహత్యకు యత్నించి ఆస్పత్రి పాలయ్యారు. వేణు చిన్నగా కోలుకుని బుధవారం సాయంత్రం ఇంటికి చేరుకున్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో తీరిక లేకుండా ఉన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు వేణు ఉదంతం గురించి తెలిసి తీవ్ర విచారం ప్రకటించారు. అలాగే, వేణుకు తన వంతు సాయంగా ఎంపీ రవిచంద్ర జెడ్పీ మాజీ ఛైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంఛార్జి లింగాల కమల్ రాజ్ ద్వారా లక్ష రూపాయలు పంపించి దయార్ద్ర హృదయాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర పంపిన లక్ష రూపాయల నగదును వేణు, ఆయన తండ్రి భద్రయ్యలకు కమల్ రాజ్ గురువారం అందజేసి ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, సర్పంచ్ సలీమా ఖాసీం, ఉప సర్పంచ్ రమాదేవి, మాజీ ఎంపీటీసీ నానబాల కిరణ్, మాధవి, కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేటర్ గుణచరిత్, వేణు సోదరుడు వెంకటేష్, పాల్వంచ రాజేష్, నానబాల హరీష్, వీరాస్వామి, ఎల్వరాజ్, కోటయ్య, సతీష్, ఉపేంద్రాచారి, నజీర్, నానబాల హరినాథ్ బాబు, షేక్ నబీ, షేక్ సలాం తదితరులు పాల్గొని ఎంపీ వద్దిరాజు దయాగుణాన్ని కొనియాడారు, ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## గ్యాస్ వినియోగదారులు తప్పనిసరి కేవైసీ చేసుకోవలెను

**మధిర, ఆగస్టు 06 (జనంసాక్షి):**
గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ నెల 15 లోపు కేవైసీ చేయించుకోవాలని మధిర శ్రీ సాయి వెంకటేశ్వర హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ దోసపాటి కళ్యాణి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల 15 లోపు గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరు కేవైసీ చేయించుకోవాలని లేనిపక్షంలో గ్యాస్ సిలిండర్ తోపాటు సబ్సిడీ రాదు అని తెలిపారు. అంతేకాకుండా. గత రెండు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం కేవైసీ చేయించాలని చెప్తున్నప్పటికీ వినియోగదారులు జాప్యం చేస్తున్నారన్నారనీ ,ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15 లోపు కేవైసీ చేయించుకోవాలని, మీ సమీపంలోని గ్యాస్ ఏజెన్సీ వద్ద గాని, గ్యాస్ డెలివరీ బోయ్ వద్ద గాని కేవైసీ చేయించుకోవచ్చు అన్నారు. ఉజ్వల కనెక్షన్ దారులు కేవైసీ చేయించుకోని పక్షంలో 350 రూపాయలు సబ్సిడీ నిలిపివేయబడుతుందని, ఈనెల 16 నుండి కేవైసీ చేయించుకొని గ్యాస్ వినియోగదారులు కమర్షియల్ ధర లోకి వెళ్ళటం జరుగుతుందని, దీంతో 2500 నుండి 3000 వరకు గ్యాస్ కొనుగోలు చేయవలసి వస్తుందని తెలిపారు. ఇప్పటికే అధికారులు, డీలర్లు, సోషల్ మీడియా కరపత్రాల ద్వారా కూడా విశేష ప్రచారం నిర్వహించినప్పటికీ జిల్లాలో ఎక్కువ సంఖ్యలో వినియోగదారులు కేవైసీ చేయించుకోలేదని, దీనివలన వినియోగదారులతో పాటు డీలర్లు కూడా ఇబ్బందులు ఎదుర్కొన వలసి వస్తుందని తెలిపారు.

## టీచర్ కావాలని విద్యార్థులు నిరసన



**ఎర్రుపాలెం, ఆగస్టు 06 (జనంసాక్షి):**
ఖమ్మం జిల్లా ఎరుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ సబ్జెక్టు టీచర్ ను గతంలో ఎర్రుపాలెం నుండి డిప్యూటేషన్ పై రేమిడిచర్ల పాఠశాల కు పంపించడం జరిగింది. ఇటీవల వేరే టీచర్ ను పంపిస్తుండడంతో గతంలో పంపించిన స్రవంతి టీచర్ను రేమిడిచర్ల స్కూల్ కి పంపించాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ సర్పంచ్ కాపు వరప్రసాద్, అఖిలపక్షం నాయకులు ఆధ్వర్యంలో గురువారం పాఠశాల ఆవరణం గేటుకు తాళాలు వేసి నిరసన తెలిపారు. విషయం తెలిసి స్పందించిన ఎంఈఓ మురళీమోహన్ రావువారు అడిగిన టీచర్ను రేమిడిచర్ల పాఠశాలకు పంపించి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.

# జయశంకర్ ఆశయాల సాధనే నిజమైన నివాళి: టీజీవో ఖమ్మం జిల్లా

**ఖమ్మం, ఆగస్టు 6 (జనం సాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతపరమైన పునాదులు వేసిన ప్రముఖ విద్యావేత్త, ఆర్థికవేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో గురువారం గెజిటెడ్ భవన్‌లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నిర్వహించిన సభలో టీజీవో జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి మేధోబలాన్ని అందించిన దూరదృష్టి గల ఆలోచనాపరుడు జయశంకర్ అని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంలో జయశంకర్ పాత్ర విశిష్టమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక ఉన్న చారిత్రక, సామాజిక, ఆర్థిక అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించి ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని దేశవ్యాప్తంగా వినిపించిన వ్యక్తి జయశంకర్ అని పేర్కొన్నారు. ఎస్‌జీపీఏ జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి కోసం జయశంకర్ జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారు. జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ప్రభుత్వ అధికారి ప్రజాసేవను అత్యున్నత బాధ్యతగా భావించి నిబద్ధత, పారదర్శకత, నిజాయితీతో విధులు నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సమర్థవంతమైన పాలన కోసం ప్రతి ఉద్యోగి తన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డా. పి. విజయ్ కుమార్, జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు, కార్యవర్గ సభ్యులు దేశభైనా అరుణ్ కుమారి, మోదుగు వెంకటేశ్వర్లు, ఇంటూరి భాస్కర్, ఏడీఏ సతీష్, ఏడీఏ నారాయణరావు, నాలుగో తరగతి ఉద్యోగ సంఘ నాయకుడు గఫూర్‌తో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.





# వంగల ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు చేయూత

## 500 దాటిన విద్యార్థికి 10000 బహుమతి

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు6 (జనం సాక్షి) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కే టి పి ఎస్ పాల్వంచలో పదవ తరగతిలో 500 మార్కులు దాటిన విద్యార్థులకు వంగల ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్క విద్యార్థికి పదివేల చొప్పున నలుగురు విద్యార్థులకు గురువారం బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమం పాఠశాల సంబంధించి సంగమేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాల్వంచ లో ప్రజ్ఞావంతులైన విద్యార్థులకు వంగల్ ఫౌండేషన్ అందిస్తున్న సహాయ సహకారాలు మరవలేనివి అని అన్నారు. వంగల ఫౌండేషన్ తరపున జలీల్ మాట్లాడుతూ స్పాంజ్ ఐరన్ మొదటి సీఎం వంగల సత్యనారాయణ పనిచేశారని, ఎల్పిజి గ్యాస్ గోడౌను స్పాంజ్ ఐరన్ లో ఏర్పాటు చేశారని. ఈ ప్రాంతంలో ప్రజ్ఞావంతులైన పిల్లలను భవిష్యత్తులో మంచిగా రాణించడానికి ఇలాంటి ప్రోత్సహకాలు ఇవ్వడం వలన వారు మరింత రాణిస్తారు అని వారి కోరిక చెప్పినారు. ప్రస్తుతం వారివారు కుటుంబము అమెరికాలో ఉన్న శ్రీమతి మీనా వంగల వారి కుమార్తె చిత్ర సూడు మరియు అనిల్ సూడు ద్వారా వంగల ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో500 మార్కులు దాటిన గుగులోతు ధరణి, దాసి హేమంత్, ఇరుకు స్నేహిత మరియు చర్ల నుండి వచ్చిన శరత్ వారి తల్లిదండ్రుల సమక్షంలో జలీల్ విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలచెక్కులను అందించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మాధవి ,మహా లక్ష్మి ,శంకర్ శ్రీలత, శిరీష, సమ్మయ్య, రమేషు, బాబురావు తదితరులు పాల్గొని వంగల ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# టేకులపల్లి కేజీబీవీలో ఇంటర్ అడ్మిషన్ల ఆహ్వానం

## కేజీబీవీ ప్రత్యేక అధికారి భూక్య సంతు

**టేకులపల్లి,ఆగస్టు 6(జనం సాక్షి):**
టేకులపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఇంటర్ ప్రథమ సంవత్స రానికి సంబంధించి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి భూక్య సంతు తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ (ఓఖఅ)15, బైపీసీ (ఃతిఖఅ) 5 గ్రూపుల్లో కొన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్య, వసతి, భోజనం, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం తదితర సౌకర్యాలు పూర్తిగా ఉచితంగా అందించబడుతున్నాయని వివరించారు. అర్హత కలిగిన విద్యార్థినులు ఆలస్యం చేయకుండా అవసరమైన ధ్రువపత్రాలతో కేజీబీవీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 15 వరకు దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ కావడంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని పూర్తి వివరాల కోసం 7680976663 టేకులపల్లి కేజీబీవీని సంప్రదించాలని తెలిపారు.






# భద్రాచలం భజన పోటీల్లో పోకలగూడెం భజన బృందానికి ద్వితీయ బహుమతి

**చంద్రుగొండ, ఆగస్టు 6 (జనం సాక్షి):**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధిలో నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి భజన పోటీల్లో చంద్రుగొండ మండలంలోని పోకలగూడెం గ్రామానికి చెందిన శ్రీ అభయ ఆంజనేయ భజన బృందం విశిష్ట ప్రతిభ కనబర్చి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది.రెండు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొన్న భజన బృందాల మధ్య జరిగిన పోటీల్లో పోకలగూడెం బృందం ఆధ్యాత్మిక భక్తి గీతాలతో, శ్రావ్యమైన భజనలతో న్యాయనిర్ణేతలను ఆకట్టుకుని ఈ ఘనత సాధించింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు భజన బృంద సభ్యులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి మంచి గుర్తింపు తీసుకొచ్చిన భజన బృందాన్ని పలువురు ప్రశంసించారు. పాల్గొన్న భజన బృంద సభ్యులు చలమల వెంకటేశ్వర్లు, సూరి ప్రభాకర్, సానం రవి, దారావత్ నాగేష్, పూజాల లక్ష్మయ్య, చిట్టెంశెట్టి లక్ష్మయ్య, సాదుల మధు, చలమల లక్ష్మయ్య, నంగునూరి మనోహర్.

# మారం జగదీష్ జన్మదిన వేడుకలు



**ఖమ్మం, ఆగస్టు 6, (జనంసాక్షి):**
తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్, తెలంగాణ ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్ జన్మదిన వేడుకలను తెలంగాణ ఎన్జీవోల సంఘం ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, తెలంగాణ ఉద్యోగుల ఐక్యత కోసం మారం జగదీష్ అందిస్తున్న నాయకత్వం అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో మరెన్నో సంవత్సరాలు ఉద్యోగులకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం ఆర్గనైజేషన్ కార్యదర్శి జెడ్.ఎస్. జైపాల్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు, ఉద్యోగులు కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, తాళ్లూరి శ్రీకాంత్, భూస చంద్రశేఖర్, శ్రీధర్ సింగ్, రాధాకృష్ణ, కోటపాటి రుక్మారావు, వీరన్న, కృష్ణ, సుధాకర్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రాజుతో పాటు వివిధ శాఖల ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# హాసిని పుట్టినరోజు.. అనాథ, నిరుపేద బాలికలకు అండగా పల్లా కిరణ్



ఖమ్మం, (జనంసాక్షి) : కుమార్తె పల్లా హాసిని పుట్టినరోజును సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తూ ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. ఖమ్మం శాంతినగర్‌లోని శాంతినగర్ బాలబాలికల పాఠశాలలో చదువుతున్న నిరుపేద బాలికలకు ఆరు నెలలకు సరిపడా శానిటరీ ప్యాడ్స్‌ను పంపిణీ చేశారు. అలాగే సెయింట్ మేరీస్ బాలికల హాస్టల్‌లో నివసిస్తున్న అనాథ బాలికలకు కొత్త చెప్పులు అందజేశారు. ఈ సందర్భంగా బాలికల మధ్య కేక్ కట్ చేసి, కేక్‌తో పాటు చాక్లెట్లు పంపిణీ చేశారు. శానిటరీ ప్యాడ్స్, పాదరక్షలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాలికల పరిస్థితిని తెలుసుకుని, తన కుమార్తె పుట్టినరోజును వారి మధ్య జరుపుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. పల్లా కిరణ్ గత రెండు దశాబ్దాలుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రతి ఏడాది ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం, కరోనా సమయంలో సుమారు 3 వేల మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ చేయడం, ప్రైవేట్ ఉపాధ్యాయులు, పేద కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు అందించడం, వరదల సమయంలో బాధితులకు ఆహారం, తాగునీరు, దుస్తులు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. నిరుపేద విద్యార్థులకు విద్య కోసం ఆర్థిక సహాయం అందించడంతో పాటు వృద్ధులు, వికలాంగులు, మహిళలు, అనాథ బాలబాలికలు, యువతకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.